జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 10 మార్చి 2026 పేజీలు : 14



2 లో..

హెచ్ పి వి టీకా కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఐఓ

## ప్రజావాణి ఫిర్యాదులను
# ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ మార్చి 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను జిల్లా అధికారులు...మిగతా 2లో

## వన్ కే రన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ పందిరి గీత రమేష్



**చిట్యాల మార్చి 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: నేటి కాలంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలంటే మార్నింగ్ వాకింగ్ తప్పనిసరి అని మున్సిపల్ చైర్మన్ పందిరి గీత ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ పరిధి చిట్యాల మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ వనిపాకల రోడ్డులో చైర్ పర్సన్ పందిరి గీత జెండా ఊపి 1 కె రన్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ కంప్యూటర్ యుగంలో అనారోగ్యానికి గురి కావడం ముఖ్యంగా బీపీ, షుగర్, థైరాయిడ్, వంటి వ్యాధుల నుండి ఇబ్బందులు పడకుండా మార్నింగ్ వాకింగ్ చేసినట్లయితే కొంత ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు కుక్కల మోహన్, కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్, బొబ్బలి సందీప రామ్ రెడ్డి, గాలి యాదమ్మ లింగయ్య, దేశపాక లతా రాజేష్, జక్రిపోతుల సత్యనారాయణ, అంగన్వాడీలు పట్టణ ప్రజలు యువత పాల్గొన్నారు.

### ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా
# నల్గొండ జిల్లాలో 5 కే రన్ ప్రారంభం

ఆరోగ్యం బాగుంటే అన్ని బాగుంటాయన్న నగర మేయర్ బుర్రి చైతన్ శ్రీనివాస్ రెడ్డి



వార్త 2లో



2 లో..

## వైద్యం వికటించి వ్యక్తి మృతి

# హెచ్ పి వి టీకా కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఐఓ

నాగార్జునసాగర్,మార్చి 9 ప్రజా జ్యోతి



నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెచ్ పి వి( హ్యూమన్ పాపులోమా వైరస్) వ్యాక్సినేషన్ సెంటర్ను నలగొండ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పద్మ సోమవారం సందర్శించి తనిఖీ చేశారు.నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో బాలికలు అందరు హెచ్ పి వి టీకాను తీసుకునే విధంగా సిబ్బంది చేపట్టవలసిన కార్యచరణను వివరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ హెచ్ పి వి టీకాను మొదటిసారి బాలికలకు ఇస్తున్న సందర్భంగా జిల్లా ఆసుపత్రి,ఏరియా ఆసుపత్రులలో మాత్రమే ఈ టీకాను అందుబాటులో ఉంచామన్నారు.ఏరియా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి వ్యాక్సినేషన్ను పర్యవేక్షిస్తుంటారు. అన్నారు.సాగర్ ఏరియా ఆసుపత్రి పరిధిలోని పెద్దవూర,అనుముల, తిరుమలగిరి సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశా వర్కర్లు అర్హులైన బాలికలను వారి తల్లిదండ్రులు తోపాటు సాగర్ లోని హెచ్ పి వి వాక్సినేషన్ కేంద్రానికి తీసుకొని రావాలని ఆదేశించారు .వారంలో సోమ,మంగళ,గురు,శుక్ర వారాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకు సాగర్ ఆస్పత్రిలోని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్లో హెచ్ పి వి టీకాలు తమ వైద్య సిబ్బంది వేస్తారన్నారు. మహిళల్లో సర్వేకల్ ( గర్భాశయ) క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్న కారణంగా రాష్ట్ర ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. 14 సంవత్సరములు పూర్తయి 15 సంవత్సరములు నిండని బాలికలందరూ హెచ్ పి వి వ్యాక్సిన్ వేసుకోవడానికి అర్హులన్నారు.నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు 21 వేల బాలికలు ఈ టీకా వేసుకోవటానికి అర్హులుగా ఉన్నారన్నారు. ప్రస్తుతము నెలరోజుల పాటు ప్రతి ఏరియా ఆసుపత్రిలో ఈ టీకా అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు.ఆమెతోపాటు వ్యాక్సిన్ కోల్డ్ మేనేజర్ ఉదయ్,యు ఎఫ్ డబ్ల్యు సి వైద్యులు హరీష్,స్టెఫీ, సూపర్వైజర్ కమలమ్మ,హెల్త్ అసిస్టెంట్లు గంగాబాయి,తిరుమల చారి ఉన్నారు.

# వైద్యం వికటించి వ్యక్తి మృతి

నల్గొండ టౌన్ మార్చి 9 (ప్రజా జ్యోతి)

వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలోని అన్సారి (డాక్టర్స్) కాలనీ బొట్టు గూడా లో ఉన్న పెరుమాళ్ళ హాస్పిటల్ లో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. బంధువులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పర్తి మండల పరిధిలోని రాజపేటకు చెందిన దాసరి నాగయ్య(40) గత నాలుగు రోజుల క్రితం జ్వరంతో పట్టణంలోని పెరుమల్ల హాస్పిటల్కు వచ్చినట్లు తెలిపారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి జ్వరం వచ్చినట్టుగా నిర్ధారించారు. వైద్య సేవలు కోసం హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకొని వైద్య సేవలు నిర్వహించారు. ఈ క్రమంలో మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడం లేదంటూ డయాలసిస్ చేయాలని బంధువులకు తెలిపినట్లు తెలిపారు.కానీ నాగయ్య మృతుడు నాగయ్య మృతి చెందింది విషయాన్ని దాచిపెట్టి మెరుగైన వైద్యశాల కోసం హైదరాబాద్కు తీసుకువెళ్లాలని సూచించినట్లు తెలిపారు. ఇది గమనించిన మృతుని వెంట ఉన్న బంధువులు మృతున్ని పరిశీలించి ఎప్పుడో చనిపోయినట్లు గుర్తించి నాలుగు రోజులు వైద్య ఖర్చులు 500000 అయినాయని ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ విషయంపై వైద్యులను నిలదీయడంతో హాస్పటల్ సిబ్బంది వైద్యులు కలిసి మాపై దాడికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గ్రామానికి చెందిన బంధువులు గ్రామస్తులు ఆస్పటల్ ముందు నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు మృతుని బంధువులకు నచ్చజెప్పి ఆందోళన కార్యక్రమాన్ని విరమింపజేశారు. మృతుని కారణాలు తెలియాల్సి ఉంది. మృతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.



# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నల్గొండ జిల్లాలో 5 కే రన్ ప్రారంభం

## ఆరోగ్యం బాగుంటే అన్ని బాగుంటాయన్న నగర మేయర్ బుర్రి చైతన్ శ్రీనివాస్ రెడ్డి





నల్గొండ మార్చి 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి): "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం అమలులో భాగంగా సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల మైదానం నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన 5 కే రన్ ను నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అందువల్ల ప్రతి ఒక్కరూ వారి వారి ఆరోగ్యాలపై దృష్టి సారించాలని కోరారు. ప్రతి ఒక్కరు ప్రతినిత్యం ఇంట్లో కాకుండా, బయటకు వచ్చి వాకింగ్ లేదా వ్యాయామం చేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారు ఆ పథకాల లబ్ది పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణ ప్రణాళికను చేపట్టిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాల్ని ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు."ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదు. ఆరోగ్యం బాగుంటే అన్ని బాగుంటాయి" అని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం చాలామంది లైఫ్ స్టైల్ సమస్యలతో బాధపడుతున్నారని, వాటిని దూరం చేసుకోవడానికి ఫిట్‌నెస్ అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని, ప్రతిరోజూ శక్తి మేరకు నడక లేదా వ్యాయామం చేయాలని సూచించారు. 5 కె రన్ ను ఎన్జీ కాలేజీ నుండి క్లాక్ టవర్ వరకు కొనసాగించారు. అనంతరం మానవహారం నిర్వహించి రన్ లో పాల్గొన్న వారితో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు పెరిక స్వాతి, మామిడి కార్తీక్ డాక్టర్ పుల్లారావు, ప్రజాప్రతినిధులు, యువత అధికారులు. మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఫిర్యాదులు ఎక్కువగా ఉన్న శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా చూడాలని చెప్పారు. ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం వివిధ కారణాలవల్ల ఆలస్యమవుతున్నట్లయితే అదే విషయాన్ని మధ్యంతర జవాబు ద్వారా ఫిర్యాదుదారుకు తెలియజేయాలని అన్నారు. ప్రజావాణి ఫిర్యాదులన్నీ ఖచ్చితంగా పరిష్కరించాలని అన్నారు. 30 రోజులకు మించి ఎలాంటి ఫిర్యాదు పెండింగ్ లో ఉండకూడదని, జిల్లా వ్యాప్తంగా ఈ ఫిర్యాదుల సంఖ్య 150 కి మించకూడదని తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా పెండింగ్ ఫైళ్ల జాబితా రూపొందించి ఈ నెల 15 లోపు వాటిని పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. వచ్చే వారం లోపు పెండింగ్ ఫైల్స్ తో సహా పరిష్కరించిన వివరాలను సమర్పించాలన్నారు. ఇకపై అన్ని కార్యాలయాల ఫైళ్లు ఈ- ఆఫీస్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, ఇందుకుగాను ఎన్ఐసి ద్వారా ప్రతి శాఖకు ఒక మెయిల్ ఐడి ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇక పై మాన్యువల్ గా కాకుండా ఆన్లైన్లోనే ఫైళ్లు సమర్పించాలని చెప్పారు. ప్రజాపాలన- ప్రజా ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రోజువారీ కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, సోమవారం జిల్లా వ్యాప్తంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో సహా అన్ని మున్సిపాలిటీలలో 5 కె రన్ మారథన్ నిర్వహించడం జరిగిందని, అలాగే సెగ్రిగేషన్ షెడ్లు, పార్కులపై దృష్టి సారించాలని, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్ లను గ్రామాలలో కచ్చితంగా వినియోగించాలని చెప్పారు. పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లను పూర్తిచేయాలని, ఇంటర్మీడియట్ పరీక్షలపై మండల ప్రత్యేక అధికారులు వారి



నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. జనగణనలో భాగంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఖరారు చేయాలని, అలాగే ఎన్యుమరేషన్ సూపర్వైజర్ లను నియమించాలని చెప్పారు. ఉగాది నాటికి సామూహిక గృహప్రవేశాలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందున గ్రామపంచాయతీ వారిగా గృహప్రవేశాలు చేసే లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా మండలాల ప్రత్యేక అధికారులు చొరవ చూపాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం (125) ఫిర్యాదులు రాగా, అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి (72), జిల్లా అధికారులకు సంబంధించి (53) ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ,చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



# వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదు ..న్యాయమూర్తి మాధవిలత

**భువనగిరి,మార్చ్ 9**

(ప్రజాజ్యోతి)జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి,ఎ.జయరాజు వారి,సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి.మాధవి లత రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు.వయోవృద్ధుల ఆశ్రమంలో ఆశ్రయం తీసుకుంటున్న వయోవృ ద్ధులతో,ముఖాముఖి జరిపి వారికి, అందిస్తున్న వసతులపై సమీక్షించి వారికి తగు సంరక్షణ మరియు ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి వివిధ పథకాల లబ్ధిని వారికి అందించేలా ఆశ్రమ నిర్వాహ కులు చూడాలని తెలియజే శారు మరియు,ఆశ్రమంలో వసతులు లేమిని గుర్తించి వాటిపై యాజ మాన్యం తగు చర్యలు తీసుకొని తగిన వసతులు కల్పించాలని తె లిపారు.ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు ఆశ్రమ మేనేజర్ పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం

## నూతన వధూవరులకు 10016 రూపాయల అందించిన సర్పంచ్



**చిట్యాల మార్చి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థి కాటం వెంకటేశం ను గెలిపిస్తే గ్రామంలో ఆడబిడ్డ పెళ్లి అయితే 10016/- పదివేల పదహారు రూపాయలు అందిస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో శ్రీ శ్రీ శ్రీ తిరుమల నాద దేవస్థానం చైర్మన్ ఒర్సు రాజు ప్రకటించడం జరిగింది, చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామం లో సోమవారం గ్రామానికి చెందిన నూతి శ్రీను కుమార్తె జ్ఞానేశ్వరి వివాహం జరిగింది. నూతన దంపతులకు చైర్మన్ పంపిన పదివేల పదహారు రూపాయల ను మండల సర్పంచ్ల ఫోరం గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒర్సు సైదులు, వార్డు సభ్యులు కురు యాదయ్య, ఎరుపుల నరసింహ, ఆమనగంటి నరేష్, నూతి వెంకటేశం, కట్ట పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పారిశుద్ధ్య పనులు ప్రారంభం

నాంపల్లి,మార్చి, 09 (ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 06, 2026 నుండి 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాంపల్లి పట్టణ కేంద్రంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఖాళీ స్థలంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, కంపచెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. దగ్గరుండి పారిశుధ్యం పనులు పర్యవేక్షించినారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రజారోగ్యం మరియు పరిశరాల పరిశుభ్రతను మెరుగుపరచడం లక్ష్యం అన్నారు. గ్రామాభివృద్ధి కొరకు ప్రజలు సహకరించాలని కోరారు.



# రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనది

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర మహిళ కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి



**ఆలేరు మార్చి 9 ప్రజాజ్యోతి**

రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని



ఉపవాసాలు ప్రార్థనలు చేసి అల్లాహు కృపా కోసం ప్రార్థించే పవిత్ర సమయం అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు తోపా కిట్లు అందించారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సౌబతత్వంతో జీవించడం ఎంతో గర్వకారణం, ముస్లిం సోదరుల సంక్షేమ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు, ఆలేరు నియోజకవర్గం లోని ప్రతి వర్గం ప్రజల అభివృద్ధి కోసం ఎప్పుడూ మీతోనే ఉంటానన్నారు. పండుగ మన అందరిలో ప్రేమ శాంతి సేవా భావం పెంచాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మున్సిపల్ చైర్మన్ బాలమణి, వైస్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్లు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

# యువత తెలంగాణ రాష్టంలోనే నెంబర్వన్ గా ఉండాలి

## తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి

**ఆలేరు మార్చి 9 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో యువకులు అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నడిచేందుకు యువకులు టెక్నాలజీకి శిక్షణ తీసుకొని నెంబర్ వన్ స్థానంలో ఉండాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఉపాధి మరియు శిక్షణ శాఖ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ



నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ చదువులో మహిళలు కూడా పురుషులతో సమానంగా చదువుతున్నారని వారికి కూడా శిక్షణ తరగతులు నేర్పించి జర్మనీ జపాన్ లాంటి ప్రదేశాలకు పంపాలన్నారు. పదవ తరగతి చదివిన విద్యార్థులు ఎవరైనా ఖాళీగా ఉంటే ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలు చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి, వివిధ కళాశాల ప్రిన్సిపాల్ లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి రథోత్సవం

**నాంపల్లి,మార్చి,09(ప్రజా జ్యోతి)**

:మండలంలోని మహమ్మదాపురం లో శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఆలయ కార్యనిర్వాహకులు వింజమూరి రంగాచార్యులు ఆధ్వర్యంలో బంతిపూలతో సుందరంగా ముస్తాబు చేసిన స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథంపై సీతారామాంజనేయ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్చారణలతో యజ్ఞ, హోమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించి, కట్న కానుకలు చెల్లించారు. స్వామివారి ఆశీర్వాదాలు



పొందారు. జై శ్రీరామ్ అంటూ చిన్నారులు యువత పెద్దలు కలిసి తాడుతో రథాన్ని లాగారు. నాంపల్లి సీఐ దూది రాజు సమక్షంలో పోలీసుల పటిష్ట బందోబస్తు నడుమ రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి జయ రామయ్య, ఉప సర్పంచ్ మారేపాక రవి కుమార్, వార్డు సభ్యులు, పూజారులు ఉన్నారు. భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని జాతర బ్రహ్మోత్సవాలను వీక్షించారు.

# అనుభవం ఉంది అంకితభావం ఉంది మరి లింగారెడ్డికి పట్టం కట్టేది ఎన్నడు?

## జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో జోరుగా వినిపిస్తున్న గుసగుసలు

## దశాబ్దాల నిబద్ధత జిల్లా స్థాయిలో తిరుగులేని సేవలు

## సీనియర్ నేతగా జిల్లాలో సుదీర్ఘ రాజకీయం అనుభవం

## ఆశాభావం వ్యక్తం చేస్తున్న లింగారెడ్డి అభిమానులు

**నాగార్జునసాగర్ మార్చి 9 ప్రజా జ్యోతి**

పదవులు వస్తుంటాయి పోతుంటాయి. కానీ,ప్రజా సేవ అనే యజ్ఞంలో ప్రజలకు ప్రత్యేక సేవలు అందించే నాయకులు కొందరే ఉంటారు.అధికారం ఉన్నా లేకున్నా,ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ,వారి గొంతుకగా నిలిచే వ్యక్తిత్వం కర్నాటి లింగారెడ్డిది. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ నీడన సామాన్యుడి కష్టమే తన కష్టంగా భావిస్తూ వస్తున్న ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరం నాయకులకు ఒక పాఠం,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా,పార్టీ కోసం దశాబ్దాలుగా జెండా మోసిన సీనియర్ నాయకులకు గుర్తింపు విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది అనే ఊహాగానాలు నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీలో వినిపిస్తున్నాయి,ఈ క్రమంలో ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి కి రాష్ట్రస్థాయి పదవి ఎప్పుడు దక్కుతుందనే అంశం ఇప్పుడు పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది,పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు,కూడా కాంగ్రెస్ వెంటే నడిచిన ఆయనకు ప్రస్తుతం అధికారంలో ఉన్న తరుణంలో తగిన గుర్తింపు ఇంకెప్పుడు లభిస్తుందా అని ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు,జిల్లాస్థాయి లో క్రమశిక్షణ గల నాయకుడిగా పేరున్న లింగారెడ్డి కి రాష్ట్రస్థాయి పదవి దక్కుతుందని మొదటి నుంచీ ప్రచారం జరుగుతోంది.ఇప్పటికే జిల్లాకు చెందిన కొందరు నేతలకు పదవులు దక్కగా,సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న లింగారెడ్డి పేరు ఎందుకు పెండింగ్‌లో ఉందనేది కార్యకర్తల ప్రశ్న,పదవుల కోసం పాకులాడకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తపించే నాయకుడు లింగారెడ్డి.గతంలో జడ్పీ వైస్ చైర్మన్‌గా ఆయన చేసిన అభివృద్ధి పనులే ఆయన సమర్థతకు నిదర్శనం.అటు సామాన్య ప్రజలు,ఇటు పార్టీ క్యాడర్ ఆయనకు రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించాలని బలంగా కోరుకుంటున్నారు లింగారెడ్డి లాంటి సీనియర్ నేతలకు గుర్తింపు ఇస్తే అది కేవలం ఆయనకు ఇచ్చే గౌరవం మాత్రమే కాదు,పార్టీ కోసం రక్తం ధారపోసిన ప్రతి కార్యకర్తకు ఇచ్చే భరోసా అని కొందరు నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల భావన, పాల్గొన్నారు.



# స్వయం ఉపాధితో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలి: ఎంపీడీవో సునిత



**నూతనకల్.. మార్చి09 (ప్రజాజ్యోతి):**

మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని స్థానిక ఎంపీడీవో సునిత అన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ మహిళ వ్యాపారిగా అవార్డు అందుకున్న మండల కేంద్రానికి చెందిన భాగ్యలక్ష్మిని తమ కార్యాలయంలో సన్మానించారు ఆమె.. భాగ్యలక్ష్మికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం ఎంపీడీవో మీడియాతో మాట్లాడుతూ.. చిన్న స్థాయి వ్యాపారం ప్రారంభించి క్రమంగా అభివృద్ధి సాధించడమే కాకుండా జిల్లా స్థాయిలో ఉత్తమ మహిళ వ్యాపారిగా గుర్తింపు పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ఉన్నతాధికారులు సైతం భాగ్యలక్ష్మిని అభినందించారు.. ఈ కర్యక్రమంలో భాగంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి వ్యాపార రంగంలో రాణించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది వేళ వేప చెట్ల క్షీణత... గ్రామాల్లో ఆందోళన

**భూదాన్ పోచంపల్లి, మార్చి 9 (ప్రజాజ్యోతి):**

మండలంలోని పలు గ్రామాల్లో వేప చెట్లు క్రమంగా ఎండిపోతుండటం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. గ్రామాల పరిసరాలు, రోడ్ల పక్కన, పొలాల అంచుల్లో ఉన్న వేప చెట్లు ఇటీవల కాలంలో ఎండిపోతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. కొన్నిచోట్ల చెట్లు పూర్తిగా ఎండిపోగా, మరికొన్ని చెట్లలో కొమ్మలు మెల్లగా ఎండిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా వేప పువ్వు, వేపాకులకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. అయితే ప్రస్తుతం చెట్లు ఎండిపోతుండటంతో రాబోయే రోజుల్లో వేప పువ్వుల లభ్యత తగ్గే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేప చెట్టు



పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించడంతో పాటు అనేక ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. వేప చెట్లను కాపాడేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. చెట్లకు తగిన సంరక్షణ కల్పించడం, ఎండిపోయిన కొమ్మలను తొలగించడం, పురుగుల నివారణ చర్యలు చేపట్టడం ద్వారా చెట్లను రక్షించవచ్చని మేధావులు సూచిస్తున్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలి

## తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్

భువనగిరి, మార్చ్ 9 (ప్రజాజ్యోతి)మహిళా దినోత్సవ వేడుకలు నవభారత్ యూత్ అసోసియేషన్ మై భారత్ సంయుక్తంగా




స్థానిక ఎస్టి హాస్టల్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,మాట్లాడుతూ మహిళలు అన్ని,రంగాల్లో ముందుం డాలని ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో పాటు మీ స్వయం శక్తితో ఎదగాలని అన్నారు, కార్యక్రమంలో రిటైర్డ్ ఏసి డబ్ల్యూ వసంత కుమారి, జెండర్ కోఆర్డినేటర్ రమణ,
బి డి,కే,డాక్టర్ నితీష అడ్వకేట్ ఎర్రం లక్ష్మి, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ ,ఉమెన్స్ డే సందర్భంగా,కేక్ కట్ చేసిన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అనంతరం విద్యార్థులకు,బహుమ తులను అందజేశారు.



# పాఠశాల విద్యార్థులకు స్టడీ చైర్స్, స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ

నూతనకల్.. మార్చి09 (ప్రజాజ్యోతి):

విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవడంతో పాటు క్రీడల్లోనూ రాణించాలని చాయ్ మిల్లెట్స్ సంస్థ సీఈఓ చిత్తలూరి సతీష్ కుమార్ సూచించారు.. సోమవారం మండలం పరిధిలోని వెంకేబల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ చైర్స్ తో పాటు స్పోర్ట్స్ డ్రెస్సులను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీన స్థాయి విద్యార్థులను చదువులతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చాయ్ మిల్లెట్స్ సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటామని విద్యార్థులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రదానోపాధ్యాయులు వెంకన్న, పీఈటీ కల్పన, చాయ్ మిల్లెట్స్ బృందం, తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాణ స్వీకారం చేసిన మూడవ వార్డు కౌన్సిలర్ వెంకట్ రెడ్డి



**హాలియా,మార్చి9(ప్రజా జ్యోతి)**

గడచిన మున్సిపల్ ఎన్నికల్లో హాలియా మున్సిపాలిటీలో మూడవ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన కుందూరు వెంకట్ రెడ్డి సోమవారం హాలియా మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి వెంకట్రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,కొంగరి రమణయ్య , ముజ్జ శ్రీహరి,శివరామయ్య, మాలకొండయి ్య,లక్ష్మణ్, చెన్నయ్య,శ్రీనివాసరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

**గరిడేపల్లి,మార్చి 09(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలం కట్టవారిగూడెం గ్రామానికి చెందిన గందే కార్తికేయన్‌కు చెందిన ఒరిజినల్ విద్యా సర్టిఫికెట్లు (ఇంటర్,పదవ తరగతి మెమో) పోయినట్లు తెలిసింది. ఫిబ్రవరి 28వ తేదీన కట్టవారిగూడెం గ్రామం నుండి గరిడేపల్లి మండల కేంద్రానికి ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో అనుకోకుండా ఆయన వద్ద ఉన్న సర్టిఫికెట్లు పోగొట్టుకున్నట్లు తెలిపారు. ఈ సర్టిఫికెట్లు తనకు అత్యంత ముఖ్యమైనవని,ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి క్రింది ఫోన్ నంబర్‌కు 9848437476 సంప్రదించి అప్పగించాలని ఆయన కోరుతున్నారు.

# అధికారులుగా మారిన ఎర్రపహాడ్ విద్యార్థులు..

**నూతనకల్.. మార్చి 09 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల,రాజకీయ నాయకుల,మండల అధికారుల వేషధారణలు ధరించి అలరించారు. ఎంపీ గా అనంతుల చరణ్,ఎమ్మెల్యే అనంతుల రిషిక, కలెక్టర్ కళ్లెం స్వాతి, డిఇఓ అనంతుల మన్విత, ఎంఈఓ కొమ్మనబోయిన స్నిగ్ధ, ఎమ్మార్వో ఇరుగు శాన్విక్, ఎంపీడీవో పొదిల జ్యోత్స్న, హెచ్ఎం గా కొండ దేవాంష్ లు పాత్రలు పోషించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనంతుల కళావతి,శ్రీరామ మాధవి,యాస జ్యోతి,సామ సవేందర్ రెడ్డి,విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన రన్

## ప్రారంభించిన నందికొండ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్

**నాగార్జునసాగర్ మార్చి 9 ప్రజా జ్యోతి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశంతో సోమవారం ఉదయం 7 గంటలకు నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హిల్ కాలనీ మెయిన్ బజార్ వరకు నందికొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్ జెండా ఊపి 5కే రన్ ను ప్రారంభించారు. అనంతరం హిల్ కాలనీ మెయిన్ బజార్ లో మానవహారం చేశారు. సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చైర్ పర్సన్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పారిశుద్ధ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా



మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నామని 99 రోజులు పాటు ఈ ప్రత్యేక కార్యచరణ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలందరూ కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ అశోక్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్,కౌన్సిలర్ లు,మున్సిపల్ సిబ్బంది,పారిశుద్ధ్య సిబ్బంది,స్థానిక యువతి యువకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పరిమితికి మించి అటవీ భూములు ఆక్రమించిన డెక్కన్ సిమెంట్

## హద్దురాళ్లు లేకపోవటం పై పలు అనుమానాలు వ్యక్తం చేసిన పిటీషనర్

## మీడియా కు ముఖంచా టేసిన డి ఎఫ్ ఓ

## ఆరోపణలు ఎదుర్కొనే అధికారి విచారణ చేయడం విడ్డూరం



**పాలకవీడు, మర్చి 9(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని సైదులు నామ రిజర్వ్ ఫారెస్ట్ లో డెక్కన్ సిమెంట్స్ కంపెనీ పై సోమవారం క్షేత్రస్థాయిలో విచారణ జరిగింది . అటవీ భూములను డెక్కన్ సిమెంట్స్ ఆక్రమించి, అక్కడ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ చేస్తున్నారు అన్ని ఇంజనీర్ పసుపులేటి సురేష్ బాబు గత కొన్నేండ్ల నుంచి ఆరోపణలు చేస్తున్నారు. ఆ క్రమంలో సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికారత కమిటీ (సీఈసీ)కి పిర్యాదు చేయటంతో డెక్కన్ సిమెంట్స్ పై విచారణ మొదలైనది. రాష్ట్ర అటవీ, గనుల శాఖ అధికారులు సరైన సమాచారాన్ని ఇవ్వకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన సీఈసీ. గత నెల 25న అధికారులను ఢిల్లీకి పిలిపించి విచారించింది అనంతరం క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని,ఆ విచారణకు పిర్యాదుదారుడిని సైతం తీసుకెళ్లాలని సీఈసీ చైర్మన్ రాష్ట్ర అటవీ శాఖను ఆదేశించారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా సూర్యాపేట జిల్లా అటవీ శాఖధికారి వీ.సతీష్ కుమార్ సోమవారం ఉదయం 11గంటలకు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. అనంతరం మీడియా అడుగుతుంటే ఎలాంటి స్పందన లేకుండా వెళ్లిపోయిన



డిఎఫ్ఓ సతీష్,పిర్యాదుదారుడు సురేష్ బాబు మాట్లాడుతూ,డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ నామ మాత్రంగా విచారణ చేసి మమా అనిపిస్తున్నారు,తాను కంప్లైంట్ ఇచ్చింది డిఎఫ్ఓపై. ఎవరైతే కంప్లైంట్ నీ ఎదుర్కొంటున్నారో ఆ వ్యక్తి వచ్చి తన కేసుని విచారణ చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. డెక్కన్ సిమెంట్ సంస్థ ప్రభుత్వం నుండి లీజ్ కు తీసుకున్న దానికంటే ఎక్కువ దాదాపు 30 హెక్టర్ల భూమి ని ఆక్రమించిందని, రెవిన్యూ, అటవీ భూములకు మధ్యగుర్తులు, పిల్లర్లు ఏమీ లేవని, ఈ విషయం గురించి అడిగితే వాళ్లకు అడ్డువస్తున్నాయని అందుకే తీశారని ఢీ ఫ్ ఓ చెప్పటం విడ్డురంగా ఉందని, డెక్కన్ ఫ్యాక్టరీ విషయంలో అటవీ శాఖ వారుసహకారం ఉన్నదని, ఈ వ్యవహారంలో కొంత అవకతవకలు జరిగాయని అది సరైన పద్ధతిలో లేదని ఆరోపించారు. కొన్ని డాక్యుమెంట్లు తన దగ్గర ఉన్నాయని చెప్పారు. ఫారెస్ట్ భూములకి కనీసం బౌండరీలు ఏర్పాటు చేయకపోవడంపై కూడా



పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నామని అన్నారు, మరికొన్నిచోట్ల హద్దులు ఏర్పాటు చేసిన వాటిని పూర్తిస్థాయిలో పర్యవేక్షించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు గుప్పించారు.

# ఉత్సాహభరిత 1కె రన్... ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 09 (ప్రజాజ్యోతి):




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్) కార్యక్రమం మునిసిపల్ ఛైర్మన్ తడక వెంకటేశ్వర్లు అధ్యక్షతన, మునిసిపల్ కమీషనర్ కె. అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 6.30 గంటలకు వినోబా మందిరం నుండి పోలీస్ స్టేషన్ వరకు 1కె రన్ ఘనంగా నిర్వహించబడింది. యువజనులు, యువకులు, పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తరువాత మునిసిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి, నూతనంగా ఎన్నికైన మహిళా కౌన్సిలర్లు, మునిసిపల్ మహిళా ఉద్యోగులు, ఆర్పీలు మరియు పారిశుద్య మహిళా సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె.లైలా, వైస్ చైర్ పర్సన్ కొయ్యడ రజని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, కర్నాటి వరలక్ష్మి, రాపోలు కావ్య, దేవరాయ కుమార్, జినుకల లావణ్య, కుడికాల అఖిల, సూరేపల్లి రాధిక, మేనేజర్ నిర్మల, సీ. అసిస్టెంట్లు రాజేశ్, ఆదిత్య, మైథిలి, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, యువజన సంఘాల నాయకులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే డిండి ఎత్తిపోతల పూర్తి

## ఫ్లోరిన్ పీడిత నల్లగొండ జిల్లాకు తాగు, సాగునీరు రావాలి

## రాచకొండ ఎత్తిపోతలను పూర్తి చేయాలి

## పెరిగిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

## సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య డిమాండ్

సంస్థాన్ నారాయణపురం,




మార్చి 09, (ప్రజాజ్యోతి) : ఫ్లోరిన్ కరువు పీడిత నల్లగొండ జిల్లాకు తాగు సాగు నీరు కోసం పోరాటాలే శరణ్యమని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య స్పష్టం చేశారు. అందుకోసం ఏళ్ల తరబడి సాగదీస్తున్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తిచేయాలని సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని అమరవీరుల భవనంలో సోమవారం సిపిఐఎం మండల కమిటీ సమావేశం జరిగింది. దొంతగోని పెద్దలు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పథకంలో భాగమైన డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి చర్లగూడెం ప్రాజెక్టు వరకు నీటిని అందించాలని వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే కరువు, ఫ్లోరిన్ పీడిత మునుగోడు ,దేవరకొండ, ఇబ్రహీంపట్నం మహేశ్వరం నియోజకవర్గాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టులో భాగమైన చర్లగూడెం ప్రాజెక్టు పూర్తి చేసి రాచకొండ లిఫ్టును ఏర్పాటు చేయాలని సంస్థాన్ నారాయణపురం మండలానికి పూర్తిస్థాయిలో సాగు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం సిపిఐ ఏం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అలాగే ఇటీవల పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గృహ వినియోగదారుల సిలిండర్ పై 60 రూపాయలు వాణిజ్య సిలిండర్ పై 115 పెంచడంతో దీని ప్రభావం ఇతర చిన్న వ్యాపారులు హోటల్లు రెస్టారెంట్లపై తీవ్రంగా పడుతున్నదన్నారు. దీనితో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గౌంటోజు శ్రీనివాసచారి, జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత, సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, దోనూరు నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దూద యాదవ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కుకుడాల మంగమ్మ, చింతకాయల నరసింహ, పిట్ట రాములు, అయితరాజు గాలయ్య, గుండు జంగయ్య, దౌల జంగయ్య, సురవీ కృష్ణమూర్తి, చాడా నరసింహ, రావిరాల మల్లేష్, వర్కాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

- మౌలిక సదుపాయాలపై దృష్టి ..





హాలియా,మార్చి9(ప్రజా జ్యోతి)

హాలియా పట్టణ అభివృద్ధే ప్రధాన ధ్యేయమని మున్సిపల్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సూచించారు. సోమవారం సాయంత్రం హాలియా మున్సిపల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైవీర్ మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా పారిశుద్ధ్యం,త్రాగునీరు, విద్యుత్,అంతర్గత రహదారులు తదితర ప్రధాన సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుండి విడుదలవుతున్న నిధులను ప్రణాళిక బద్ధంగా ఖర్చు చేసి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.ప్రజా పాలన -అభివృద్ధి ప్రణాళికలో భాగంగా పట్టణంలో ఉన్న ప్రధాన సమస్యలపై ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల కోసం తీర్మానం చేశారు.మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ శ్రీనివాసరెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కర్నాటి లింగారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్,చెరుపల్లి ముత్యాలు,బొంగరాల యేసు రాజు, నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,గౌహర్ జబీన్ మజాహర్, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, ఎడవల్లి మేరీ రంజిత్,చిట్టిపోలు శ్రీదేవి కరుణా సాగర్, కడమంచి ప్రమీల శ్రీను,కాకునూరు నారాయణ గౌడ్, కుకడాల ఆంజనేయులు ,సర్పంచ్ మదన్ రెడ్డి మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతం తో టిప్పర్ దగ్ధం

చండూరు మార్చి 9(ప్రజా జ్యోతి)

విద్యుత్ ఘాతం తో టిప్పర్ దగ్ధం అయిన ఘటన చండూర్ మండలం లోని తుమ్మలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బంగారిగడ్డ నుండి నాంపల్లి వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా టిప్పర్లు మట్టి తరలిస్తున్నాయి. అందులో భాగంగా సోమవారం గ్రామ శివారు లో మట్టి అన్లోడ్ చేస్తూ డ్రైవర్ ట్రాలీ కిందకు దింపకుండానే పైన ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లు గమనించకుండా టిప్పర్ను ముందుకు తీసుకురావడం తో కరెంట్ షాక్ తగిలి మంటలు అంటుకుని టిప్పర్ పూర్తిగా దగ్ధమైంది. కరెంట్ షాక్ తో అప్పటికే గాయపడిన డ్రైవర్ బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నప్పటికీ కాళ్లు, కడుపు భాగంలో తీవ్రంగా గాయాలు కావడంతో అత్యవసర చికిత్స నిమిత్తం నల్లగొండలోని ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తులు ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడం తో అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి , దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# మాచినపల్లి గ్రామ కార్యదర్శిగా రాజేష్



**నూతనకల్... మార్చి 09 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని మాచినపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా రాజేష్ ను నియమించినట్లు ఎంపీడీవో సునీత సోమవారం తెలిపారు ఇతను గతంలో వికారాబాద్ జిల్లా దోమ మండలం నుండి సూర్యాపేటకు బదిలీ కాగా సూర్యాపేట నుండి మాచన పల్లి గ్రామానికి నియామకమైనట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల అందజేత

చౌటుప్పల్, మార్చి 9 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలల



బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ లు అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఓరగంటి శ్రీనివాస్ గౌడ్ సమకూర్చిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. పదో తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అభ్యాసానికి తోడ్పడే విధంగా పరీక్ష సామగ్రి అందించిన ఓరగంటి శ్రీనివాస్ గౌడ్‌ను వారు అభినందించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం

## ఎం జె ఎఫ్ నారాబోయిన రవి ముదిరాజ్



**మునుగోడు, మార్చి 09: (ప్రజా జ్యోతి)**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో మునుగోడు మండల పరిధిలోని పలు పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు, విద్యార్థినులకు పరీక్షల కోసం ఎగ్జామ్ ప్యాడ్స్ ఖ+దీఎ మరియు కమ్మగూడెంలోని గురుకుల బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అ అలాగే సోమవారం రోజున కొంపల్లి, పలివెల, కిష్టాపురం వివిధ పాఠశాలల్లో మొత్తం 450 ఎగ్జామ్ ప్యాడ్స్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు వీజీఖీ లయన్ నారబోయిన రవి స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, మార్చి 14 నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే విధంగా ఈ ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి టి. మల్లేశం, కొంపల్లి సర్పంచ్ జిడిమాడ్ల నిర్మల నర్సింహా, పలివెల మాజీ సర్పంచ్ గజ్జెల బాలరాజు మరియు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వీజీఖీ లయన్ నారబోయిన రవి, 1వ వైస్ ప్రెసిడెంట్ లయన్ మిర్యాల వెంకటేశ్వర్లు, 2వ వైస్ ప్రెసిడెంట్ లయన్ అనంత స్వామి గౌడ్, ట్రెజరర్ లయన్ మిర్యాల వెంకటేశం, సభ్యులు లయన్ మిర్యాల శ్రీనివాస్, లయన్ ాా= వెంకటేశ్వర్లు, లయన్ మిర్యాల మణికంఠ, లయన్ పాల్వాయి చెన్నరెడ్డి, లయన్ యడవల్లి సురేష్ కుమార్, లయన్ అరుణ్ కుమార్, లయన్ పల్లెర్ల శ్రీకాంత్, లయన్ బండారు మల్లేశం, లయన్ హరి ప్రసాద్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య జీవనశైలి కోసమే 5 కే రన్

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి




**హాలియా,మార్చి9(ప్రజా జ్యోతి)**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం హాలియా మున్సిపాలిటిలో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కే రన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య జీవనశైలి కోసము వ్యాయామం ఉపయోగ పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, కడమంచి ప్రమీల శ్రీను,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,బొంగరాల యేసు రాజు,మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్,చేరుపల్లి ముత్యాలు,పిల్లి చంద్రకళ ఆంజనేయులు,దేపావత్ ప్రసాద్ నాయక్,ఎడవల్లి మేరి రంజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుకడాల ఆంజనేయులు,గడ్డం రమణయ్య, ఎల్లయ్య చారి,గౌస్,చందు,రమేష్, శోభన్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 09 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పిలయపల్లి గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సోమవారం రోజున స్థానికులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పచ్చిపాల నరసింహకు 56,000 రూపాయలు, పెరుమాండ్ల విజయ్ కుమార్ కు 38,000 రూపాయల చెక్కులు అందించబడ్డాయి. కార్యక్రమంలో సర్పంచ్ మహాలక్ష్మి డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, ఉపసర్పంచ్ బంధారపు లక్ష్మణ్ గౌడ్, గ్రామ శాఖ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు ప్రజల సహకారం అవసరం

## సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

**మునగాల మార్చి 09 (ప్రజా జ్యోతి):-**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మునగల మండల కేంద్రంలో సోమవారం పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నర్సరీ ప్రాంతంతో పాటు పలుచోట్ల పేరుకుపోయిన చెత్తను సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని మునగల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా గ్రామపంచాయతీ తరఫున పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరమైన వాతావరణంతో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె ప్రజలను కోరారు. అదేవిధంగా గ్రామంలో చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించామని, భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, వార్డు సభ్యులు, ఎంపీడీవో రమేష్, దీన్ దయాల్, ఎంపీ ఓ నరేష్,పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవీందర్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, ఆరోగ్య శాఖ సిబ్బంది, అక్కినపల్లి రవి,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిల్లంచర్ల వరలక్ష్మి ఆశయ సాధనకు కృషి చేయాలి


## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్




**మునగాల, మార్చి 9 ప్రజా జ్యోతి ):-**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్ల వరలక్ష్మీ ఆశయ సాధన కోసం వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు, సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన చిల్లంచర్ల వరలక్ష్మి సంతాప సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, మొదటగా సిపిఐ పార్టీ మరియు వివిధ రాజకీయ పార్టీలు నాయకులు కార్యకర్తలు చిల్లంచర్ల వరలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆమె మృతికి సంతాప సూచికగా రెండు నిమిషాలు మౌనం పాటించారు, అనంతరం నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, చిల్లంచర్ల వరలక్ష్మి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు ఆమె ఎల్లప్పుడూ భర్త అడుగుజాడల్లో నడుస్తూ స్ఫూర్తిదాయక పాత్ర పోషిస్తూ వెన్నుదన్నుగా నిలిచారన్నారు, వరలక్ష్మమ్మ ఉన్నత కుటుంబంలో పుట్టిన మహిళగా ఉన్నప్పటికీ కమ్యూనిస్టు పార్టీ పైన పార్టీ సిద్ధాంతం పైన ఎనలేని అభిమానం చూపించేదని,తన భర్త ప్రజా పోరాటాలకు పార్టీ కార్యక్రమాలకు సమయం కేటాయిస్తూ తీరిక లేకుండా గడుపుతున్న పరిస్థితుల్లో కుటుంబ బాధ్యతల్ని ఆమె నిర్వర్తిస్తూ తనకున్న 9 మంది పిల్లల్ని పెంచి పోషించే బాధ్యతను భుజాన వేసుకున్నదని ఆయన అన్నారు, నేటితరం మహిళలకు వరలక్ష్మమ్మ జీవితం ఒక స్ఫూర్తిదాయకమని, ప్రజా ఉద్యమాల పట్ల ఆమెకున్న అంకితభావం, సేవా గుణం ఆమెను ప్రజలకు చేరువచేసిందని ఆయన అన్నారు, ఆమె సహకారం వల్లనే మునగాల పరగణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ఆనాడు విస్తరించగలిగిందని ఆయన తెలిపారు, ఆమె ఆశయాలని సాధించడమే ఆమెకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయనతెలిపారు,ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులునంద్యాల రామిరెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డి, పైడిమరి వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య మునగాల గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, యుగంధర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, సత్తిబాబు, కోళ్ల ఉపేందర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఐ పార్టీ నాయకులుసిహెచ్ సీతారాం, మామిడి చిన్న రాములు, రాఘవరెడ్డి, వరలక్ష్మి కుటుంబ సభ్యులు ఠాగూర్ బాబు, కందిబండసత్యనారాయణ, గిరిబాబు, వివిధరాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, ఆర్యవైశ్య ప్రముఖులు అర్వపల్లి శంకర్, ఓరుగంటి రవి, ఎల్వీ ప్రసాద్ ,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతాప సభకు హాజరైన పేద మహిళలకు వరలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు చీరల పంపిణీ చేశారు,

# విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ



**నల్లగొండ మార్చి 9 (ప్రజా జ్యోతి )**

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఒక్కరోజు స్వపరిపాలన కార్యక్రమాలు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ శ్రీ అన్నారు. సోమవారం ఎస్. టి కాలనీ శేషమ్మ గూడెం ప్రాథమిక పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. అనంతరం



ఉపాధ్యాయుల గా వ్యవహరించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ శ్రీ, ఉపాధ్యాయురాలు జి. మౌనిక అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రికార్డు పరిశీలించి న్యాయం చేయాలని కలెక్టర్ కు వినతి .. డోకూరు ప్రభాకర్ రెడ్డి

**నల్గొండ మార్చి 9 (ప్రజా జ్యోతి)**

సోమవారం ప్రజావాణిలో భాగంగా రికార్డును పరిశీలించి న్యాయం చేయగలరని డోకూరి ప్రభాకర్ రెడ్డి కలెక్టర్కు వినతి పత్రం అందజేసి మీడియాతో మాట్లాడారు. నా భూమి ఎస్ఎల్బీసీ సమీపంలో గల పండ్ల మార్కెట్ ఎదురుగా సర్వేనెంబర్ 494 /ఊ లో గల మూడు ఎకరాలు భూమిని మా మామ కట్ట రామచంద్ర రెడ్డి 1982లో దానిపట్టే దారు అయినా అబ్దుల్ కరీం వద్ద అయిదు ఎకరాలు కొనుగోలు చేశాము. మా తండ్రి అయిన రామ నర్సింహారెడ్డి మూడెకరాల భూమిని 1995 సంవత్సరంలో కట్ట రామచంద్రారెడ్డి నుండి కొనుగోలు చేసినారు మా తండ్రి మరణం తరం ఆ మూడు ఎకరాల భూమి నా పేరు మీద అయినది జేరిపోతుల కమలమ్మ ఆమె సర్వే499 నెంబర్ లో ఎకరం భూమి కలదు ఆమె తన భూమిని అమ్ముకున్నది ఆ తరువాత ఇట్టి భూమి ఒక ఎకరం సర్వే నెంబర్ 494లో ఎలా వచ్చిందో రికార్డులో లేదు కమలమ్మ నుండి జెర్రిపోతుల కిరణ్ కుమార్ కు 20 గుంటల మరియు జెర్రిపోతుల ప్రవీణ్ కుమార్ కు 20 గుంటలు సర్వే నెంబర్ 494 లో పాసుబుక్ వచ్చింది ఇది ఎలా వచ్చిందో రికార్డు అమెండ్మెంట్ లో లేదు వారికి గల భూమి సర్వే నెంబర్ 494లో గల భూమిని కిరణ్ కుమార్ కాలెపురం మనీ చందర్ కు 20 గుంటల భూమిని అమ్మినాడు నా భూమిలోకి జారిపోతుల కిరణ్ కుమార్ మరియు కాలా లేపురం మనీ చందర్ ఇంకా ఇంకా 20 మంది మాఫియాగా ఏర్పడి నా భూమిలో అక్రమ ప్రవేశం చేసి నా భూమి పెన్సింగ్ కడీలు మరియు ఫెన్సింగ్ వైర్లు మరియు రేకులను జెసిబి సాయంతో ధ్వంసం చేశారు. దాని విలువ సుమారు రెండు లక్షలు ఉంటుంది నేను నా భూమి వద్దకు వెళ్లి వారిని భూమిలో ఎందుకు మీరు అకారణంగా నా పెన్సింగ్ ను కడిగిలను తొలగించారు అని అడగగా వారు నన్ను కూడా జెసిబి తో తొక్కించండి నలుగురు వ్యక్తులు గట్టిగా పట్టుకున్నారు, వారి నుండి తప్పించుకొని 100 కాల్ చేశాను పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చినాను వారిని పోలీసు లు పట్టుకొని కేసు నమోదు చేసినారు. కావున ఈ విషయంపై విచారించి రికార్డు పరిశీలించి నాకు న్యాయం చేయగలరని సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.



# మీసేవ ఆధార్ కేంద్రాలు ఘరానా మోసాలు

## ఆధార్ నమోదు కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

## కట్ట లింగస్వామి- డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి.




**మునుగోడు, మార్చి,09,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండలం కేంద్రంలో ని ఉన్నటువంటి మీసేవ మరియు ఆధార్ నమోదు కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని, ప్రభుత్వ సర్వీస్ పేరుతోటి పేద ప్రజల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానిక ఎమ్మార్వో నరేష్ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ మీసేవ మరియు ఆధార్ నమోదు కేంద్రాలలో ఏదేని ఒక పనికి సంబంధించి ప్రభుత్వపరంగా సర్వీస్ రుసుము నిర్ణయించినప్పటికీ మీసేవ మరియు ఆధార్ నమోదు కేంద్రాల నిర్వహకులు సర్వీస్ పేరుతోటి పేద ప్రజల దగ్గర అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. కొత్త ఆధార్ నమోదుకు సంబంధించి ప్రభుత్వపరంగా ఎలాంటి రుసుము తీసుకోకూడదని నిబంధన ఉన్నప్పటికీ ఒక్కొక్కరి దగ్గర రెండు వందల రూపాయలు చొప్పున సర్వీస్ చార్జీ వసూలు చేస్తున్నారని ఆధార్ కార్డులలో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రంగా మార్చడానికి పెద ఎత్తున ప్రజలు నుండి వసూలు చేస్తున్నారు అధికారపరంగా తక్షణమే చర్య తీసుకోవాలని కోరారు

# మోత్కూర్ మున్సిపల్ కమిషనర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**మోత్కూర్ మార్చి 9 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్‌పై బుజిలాపురం గ్రామ మాజీ సర్పంచ్ చేతరాసి వీరస్వామి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామ సర్వే నెంబర్ 541లో ఎకరాలు 2.06 భూమి ఇళ్ల స్థలాలుగా ఉన్నట్లు తెలిపారు. ఈ భూమికి సర్వే నిర్వహించి హద్దురాళ్లు కూడా నిర్ణయించారని చెప్పారు. బుజిలాపురం నుండి మోత్కూర్, బుజిలాపురం నుండి అనాజిపురం వెళ్లే రోడ్డు వెంట ఈ భూమి ఉన్నట్లు వివరించారు.
అయితే కొంతమంది వ్యక్తులు సర్వే నంబర్ హద్దులు దాటి, ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డు మీదికి వచ్చి ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై 06-12-2025, 12-01-2025, 23-02-2026 తేదీల్లో మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ సర్వే ఫీజు చెల్లించాలని సూచించగా తాను ఫీజు చెల్లించినట్లు చెప్పారు. అనంతరం 02-03-2026న మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి, సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి మరియు మున్సిపల్ సిబ్బంది భూమి హద్దులు నిర్ణయిస్తున్న సమయంలో, వారి సమక్షంలోనే బుజిలాపురం గ్రామానికి చెందిన దూదిమట్ల శ్రీనివాస్ రెడ్డి, దూదిమట్ల చంద్రకళ తనపై దాడి చేసినట్లు తెలిపారు. ఇళ్ల స్థలాలకు భూమి విక్రయించిన వ్యక్తులు రోడ్డు హద్దులు ఆక్రమించి ఇండ్ల నిర్మాణాలకు సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా పక్కనే ఉన్న తన పట్టా భూమిలోకి కూడా దౌర్జన్యంగా ప్రవేశిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా, భవనాల నిర్మాణానికి వారితో కలిసి సహకరిస్తున్నారని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో వీరస్వామి ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని అధికారులను ఆయన విజ్ఞప్తి చేశారు.




# కొయ్యలగూడెంలో సందడిగా 'స్వపరిపాలన'

**చౌటుప్పల్, మార్చి 9 (ప్రజా జ్యోతి):**

రేపటి పౌరులే నేటి పాలకులుగా మారారు. చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం ప్రాథమిక పాఠశాల వేదికగా విద్యార్థులు తమ పాలనా దక్షతను చాటారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన 'స్వపరిపాలనా దినోత్సవం' ఆద్యంతం అలరించింది. పుస్తకాలతో కుస్తీ పట్టే చిన్నారులు ఒక్కరోజు అధికారుల అవతారమెత్తి అసలు సిసలు పాలనా యంత్రాంగాన్ని తలపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ ప్రభుత్వ విభాగాల అధికారుల పాత్రల్లో ఒదిగిపోయారు.?కలెక్టర్‌గా రుతిక, ఎమ్మెల్యేగా రేష్మిత తమదైన శైలిలో సమీక్షలు నిర్వహించగా..?డీఈవోగా రాగిణి, ఎంఈఓగా జశ్వంత్, ఎంపీడీవోగా సాత్విక విద్యాశాఖ మరియు మండల అభివృద్ధిపై దృష్టి సారించారు. ఎమ్మార్వోగా అర్జున్, హెచ్‌ఎంగా సాయి భార్గవ్, సర్పంచ్‌గా కార్తీక్, ఎస్ఎంసీ చైర్మన్‌గా నిదిశ్రీ తమ బాధ్యతలను సమర్థవంతంగా పోషించారు. అధికారుల వేషధారణలో ఉన్న విద్యార్థులు కేవలం పాఠశాలకే పరిమితం కాకుండా, గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ వీధుల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలకు చేరుకుని పలు తరగతులను సందర్శించి, విద్యా కార్యక్రమాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు తీసుకున్న ఈ వినూత్న చొరవను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడి యాదయ్య, ఉపాధ్యాయులు పోరెడ్డి సుజాత, కంటు నగేష్, ఎస్ఎంసీ చైర్మన్ చెన్న మాధవి, వాలంటీర్లు వనిత, రజిని, కళ్యాణి, మాధవి లు విద్యార్థులను ప్రోత్సహించారు.




# సాగర్ బీసీ గురుకులంలో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు

## పదో తరగతి విద్యార్థుల జ్ఞాన సరస్వతి పూజ



**నాగార్జునసాగర్,మార్చి 9 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ లోని బీసీ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షల సందర్భంగా పాఠశాల ప్రాంగణంలోని సరస్వతీ దేవి ఆలయంలో సోమవారం పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తెలిపిన వివరాల ప్రకారం ప్రతి ఏటా పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు,అమ్మవారి ఆశీస్సులు అందించేందుకు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుందన్నారు,అర్చకులు రామానుజన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా,చదివిన అంశాలను గుర్తుంచుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు,ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు సరస్వతి దేవి ఆశీస్సులు ప్రార్థనలు పొందారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం భక్తిశ్రద్ధలతో పాల్గొంది.

# అగ్నిగుండాల్లో అపశృతి - - ఇద్దరికి తీవ్ర గాయాలు

**మోత్కూర్ మార్చి 9 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అగ్నిగుండాల కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. స్వామివారిని మోస్తూ అగ్నిగుండం దాటుతున్న సమయంలో భక్తుల తోపులాటలో ఇద్దరు వ్యక్తులు జారిపడి అగ్నిగుండంలో పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అగ్నిగుండాల కార్యక్రమాన్ని వీక్షించేందుకు తరలివచ్చారు. ఈ సమయంలో స్వామివారి ప్రతిమను మోస్తూ అగ్నిగుండం దాటుతున్న భక్తుల్లో అకస్మాత్తుగా తోపులాట ఏర్పడడంతో ఇద్దరు వ్యక్తులు నియంత్రణ కోల్పోయి అగ్నిగుండంలో పడిపోయారు.
వెంటనే అక్కడ ఉన్న భక్తులు, నిర్వాహకులు అప్రమత్తమై అగ్నిగుండంలో పడిన వారిని బయటకు లాగి రక్షించారు. తీవ్రంగా కాలిన గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి గురించి వైద్యులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.
ఈ ఘటనతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో ఉండడంతో కొద్దిసేపు కార్యక్రమాన్ని నిలిపివేశారు. అనంతరం పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్న తరువాత కార్యక్రమాన్ని కొనసాగించారు. బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుండటంతో ఇలాంటి ఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# మెడికల్ విద్యార్థినికి 'భాస్కర్ ఫౌండేషన్' భరోసా

## రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేసిన చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్

**చౌటుప్పల్ , మార్చి 9 (ప్రజా జ్యోతి):**

పేదరికం చదువుకు అడ్డుకాకూడదనే లక్ష్యంతో ఈఎల్వీ భాస్కర్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఒక వైద్య విద్యార్థినికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు సర్వేలు గ్రామానికి చెందిన కట్టెల మల్లేష్ కుమార్తె కట్టెల నాగలక్ష్మి ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎస్.వి.ఎస్ మెడికల్ కళాశాలలో డెంటల్ ద్వితీయ



సంవత్సరం చదువుతోంది కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కళాశాల ఫీజు చెల్లించడం ఆమెకు భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ తక్షణమే స్పందించారు. విద్యార్థిని చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో ఫీజు నిమిత్తం రూ. 20 వేల నగదును ఆమెకు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఇరుగదిండ్ల భాస్కర్ మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదన్నదే తమ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి,భవిష్యత్తులో తాను కూడా నిరుపేద ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సాయం పట్ల విద్యార్థిని కుటుంబ సభ్యులు ఫౌండేషన్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన... తహసిల్దార్, ఎంపీడీవో

**నూతనకల్.. మార్చి 09 (ప్రజా జ్యోతి):**

గ్రామ సమగ్రాభివృద్ధిలో వార్డు సభ్యులు భాగస్వాములు కావాలని తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునితలు కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు దర్శనపెల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. గ్రామంలోని నర్సరీ ని పరిశీలించి మాట్లాడుతూ మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులుఉపసర్పంచులు వార్డు సభ్యులు ఉన్నారు.




# లింగో..ఓలింగో నామస్మరణంతో మారుమ్రోగుతున్న ఎర్రబెల్లి గుట్ట..

**-మూడోవరోజుకు చేరుకున్న ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతర.**

**-ముగిసిన లింగమంతులస్వామి-మాణిక్యాలదేవి కళ్యాణం**

**-భక్తులతో కిక్కిరిసిన ఎర్రబెల్లి లింగమంతుల గుట్ట వద్ద యాదవులు మొక్కులు తీర్చుకున్న యాదవులు**

**-రాష్ట్ర, జిల్లాల నలుమూల నుంచి తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్న భక్తులు**

**-ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దురాజ్ పల్లి జాతర తర్వాత యాదవుల అతి పెద్ద రెండోవ జాతర**

**-జాతరకు హలియ సీఐ ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహణ...**

**నిడమనూరు, మార్చి 09(ప్రజాజ్యోతి):**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతర యాదవులు నిర్వహించే జాతరలో పెద్దగట్టు (దురాజ్ పల్లి) తర్వాత నల్లగొండ జిల్లా నిడమనూరు



మండలం ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతర..ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండోస్థానంలో నిలిచింది. రెండేళ్ళకోసారి జరిగే ఈ జాతరకు యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నామని ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ మాట్లాడుతు శనివారం మార్చి07న రాత్రి 8గంటలకు ఎర్రబెల్లి గ్రామయాదవులు మందగంపలతో జాతర మొదలై ఆదివారం మార్చి 08వతేదీ రాత్రి 10గంటలకు తల్లిగంప, తెల్లవారుజామున 2గంటలకు శ్రీ లింగమంతులస్వామి, మాణిక్యాలదేవి కళ్యాణం, మార్చి 09వతేది సోమవారం ఉదయం 8గంటలకు శ్రీ లింగమంతుల స్వామికి (నైవేధ్యం) బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. అనంతరం బక్తులు సుమారు 8వేల మంది భక్తులు లింగమంతుల స్వామి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం5గంటలకు యలమంచమ్మ బోనాలు సమర్చినట్లు ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ తెలిపారు. అదేవిధంగా ఎర్రబెల్లిశ్రీ లింగమంతుల జాతర సందర్భంగా లింగమంతుడు, మాణిక్యాలదేవిల కళ్యాణం పాటు ఐదుగురు అమ్మలకు నల్లగొండ ఎంపీ కుందురు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి లుప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఎర్రబెల్లిశ్రీ లింగమంతుల జాతర సందర్భంగా లింగమంతుడు-మాణిక్యాలదేవిల కళ్యాణం పాటు ఐదుగురు అమ్మలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలతో పాటు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాల నలుమూల నుంచి



భక్తులు వచ్చి ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు.

**-జాతరకు పోలీసులు బందోబస్తు నిర్వహణ..**

ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతరకు పోలీస్ బందోబస్తు నిర్వహించినట్లు హలియ సీఐ డి. సతీష్ రెడ్డి తెలిపారు. ఈ



సందర్భంగా హాలియ సీఐ సతీష్ రెడ్డి మాట్లాడుతు ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుముల నుంచి భక్తులు అధికసంఖ్యలో సతీష్ రెడ్డి , మాట్లాడుతు ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుముల నుంచి భక్తులు అధికసంఖ్యలోరావడంతో పాటు ట్రాఫిక్ జామ్ కాకుండా,అదేవిధంగా భక్తులకు ఇబ్బందుల పడకుండా ముందస్తుగా పోలీస్ బందోబస్తులో భాగంగా సీఐ01,ఎస్ఐలు 07గురు కానిస్టేబుల్, హోంగార్డులు కలిపి 72మంది



సిబ్బందిని,20మంది స్పెషల్ డిపార్ట్మెంట్ నియమిస్తున్నట్లు హలియ సీఐ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు ఎస్ఐ సురేష్, కానిస్టేబుళ్లు,తదితరులు హాజరైయ్యారు . ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతిసత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎర్రబెల్లి సర్పంచ్ ఐతగోనిమధు, ఉపసర్పంచ్ కందుకూరి నవీన్, నిడమనూరు ఎస్ఐ సురేష్ , పోలీస్ సిబ్బంది,కానిస్టేబుళ్లు, తదితరులు హజరైయ్యరు.

